# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.


## **జీవముగల వారై పరిపాలించుట** (Reigning in life)


జాయిసీ మోరీస్ By Joyce Morris


దేవుడు ఈ పరిచర్యకు ఒక పేరును ఇచ్చెను. ఈ పరిచర్య పేరు "జీవమునకు ప్రభువు" అని పిలుస్తారు. మీ జీవితము పూర్తిగా యేసుక్రీస్తు యెుక్క అధికారములోనికి రావడానికి ముందు ఆయన మీ మనస్సును స్వాధీనపర చుకోవలసి ఉంది. ఈ ప్రక్రియ ఆయన ఒక్కసారే చేయదు. నీ ఆత్మను ఆయన స్వాధీనము చేసుకొనుట అనగా నీ మనస్సు మారి రూపాంతరము చెందుట. ఆయన నీ ఆలోచన విధానము మరియు నీవు చేయు పనులలో మార్పు తీసుకు రావడం మొదలుపెట్టును. ఆయన నీ వైఖిరి మరియు నీ మనోభావము మరియు నీ జీవితములో వచ్చు పరిస్థితులను నీవు ఏ విధంగా చూస్తున్నావో మొదలగు వాటినన్నిటిని మార్చును. ఇటువంటి విధానములో నీవు వెళ్లవలసి ఉంటుంది.

ప్రపంచమంతటిలో చాలా చెడుతనము ఉన్నది. చెడుతనము ఈ లోకానుసారమైన మనస్సు నుండి వెలువరించి పుట్టుచున్నది. ఈలోకానుసారమైన మనస్సు జీవమును ఉత్పత్తి చేయలేదు. క్రీస్తు మనస్సు ఒక్కటే జీవమునిచ్చును. అందువలననే క్రీస్తు మనస్సులోనికి మనము మార్పు చెందవలెను. మనము క్రీస్తు మనస్సులోనికి రూపాంతరము చెందడానికి చాలా సమయం పడుతుంది ఎందుకంటే మనము ఈ లోకములో నుండి వచ్చినవారము. మన ఉద్దేశ్యాలు, మార్గాలు, మరియు నమ్మకాలు అన్నీ కూడా ఈ లోకానికి సంబంధించినవే. మన తల్లిదండ్రులతో ఈ నమ్మకములు, ఆలోచనలు ఈలోకములోనికి వచ్చినవి. సంఘక్రమములు, మతములు అన్నియు ఆవిధముగానే తేబడినవి. ''నేనే మార్గమును'' అని యేసుక్రీస్తు చెప్పియున్నారు, మనము క్రీస్తు అనే మార్గము ద్వారానే దేవుని రాజ్యములోనికి వచ్చియున్నాము. మనము దేవుని రాజ్యములోనికి వచ్చినప్పుడు మనతో సమస్త సామాగ్రిని తెచ్చుకున్నాము అనగా మనము ఈలోకములో నేర్చుకున్నదంతా దేవుని రాజ్యములోనికి తెచ్చుకున్నాము. ఇదియే దేవుని రాజ్యమునకు ఇబ్బందియాయెను. అది దేవుడు ఆలోచించిన విధానము కాదు మరియు అది దేవుని మార్గము కాదు. మనము పూర్తిగా ఆయనకు సమర్పించుకున్నప్పుడు యేసుక్రీస్తు ఆయన ఆత్మ ద్వారా మనకు ఆయన మార్గాలను బోధించడం మొదలు పెడతారు. అందువలననే ఆయన చెప్పెను. **నేనే మార్గమును, నేనే సత్యమును, నేనే జీవమునై యున్నాను.** క్రీస్తు ద్వారా మీకు ఇవ్వబడిన ప్రతి సత్యము మీ జీవితములో దేని విషయంలో విడుదల అవసరమై ఉందో దాని విషయంలో స్వాతంత్ర్యమును పొందుకోగలవు. ప్రభువు ఆయన ఆత్మ ద్వారా మనలో ఉన్న, మనకు తెలియని కార్యములు లేదా తెలిసిన కార్యములను దహించివేయును. కొన్నిసార్లు క్రీస్తు మనస్సునకు వ్యతిరేకముగా మనలో పోరాటములు జరుగును. అవి మనకు తెలియకపోవచ్చు కాని దేవునికి తెలియును. 2కొరింథి 10:5 **"మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడినట్లు చెరపట్టబడి యున్నాము".**

మనము జీవితము అనగా ఏమిటో అర్థము చేసుకొనవలసిన అవసరత ఎంతైనా ఉన్నది. జీవితము అంటే ఏమిటి? చాలామంది ప్రజలు జీవితము అనగా తినుట, ఎక్కువ ధనము సంపాదించుట, సుందరమైన కారు నడిపించుట, కావలసిన ఉద్యోగములు పొందుట అని అనుకొందురు. జీవితము అంటే ఏమిటి? జీవితము అనగా నీ మనస్సులో శాంతి ఉండుట, నీకు శాంతి లేకపోతే బాధ, విచారము మరియు క్లిష్ట పరిస్థితులు ఉన్నట్లే. జీవితము అంటే శాంతిగల మనస్సు, నీ ఆత్మలో శాంతి ఉన్నప్పుడు నీకు విచారములుండవు. ఆ శాంతితో నీవు రేపటి గూర్చి ఆలోచించవు. అలా ఉన్నప్పుడు మాత్రమే నీవు చక్కగా జీవించగలవు. ఆ శాంతిని ఇద్దరు దొంగలు నీ వద్ద నుండి దోచుకొందురు. ఆ ఇద్దరు దొంగలు ఎవరనగా **జరిగిపోయినది** (భూతకాలము) **జరుగబోయేది**(భవిష్యత్తు కాలము). అందువలననే ప్రభువు నీవిప్పుడే ఆయనయందు జీవించమని బోధించుచున్నారు. కొన్నిసార్లు భవిష్యత్తులో జరగబోయే వాటిని గురించి ప్రణాళిక వేసుకుంటావు. అయితే ప్రభువు నీతో

మాట్లాడితేనేగాని, బవిష్యత్తును గూర్చి ఆలోచించకూడదు. ఉదాహరణకు నీవు ఫ్రాన్స్ దేశానికి వెళ్ళాలి, అప్పుడు ప్రభువును ఎప్పుడు వెళ్ళాలని అడుగుము. మత్తయి 6:34 **రేపటిని గూర్చి చంతింపకుడి. రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును. ఏనాటి కీడు ఆనాటికి చాలును.** ఇప్పుడే శాంతిలో జీవించుట కొన్నిసార్లు చాలా కష్టతరము అవునుకదా! నీవు సంపూర్ణముగా ఆత్మ మరియు యేసు వాక్యమునకు నీ జీవితమును అప్పగిం చవలెను. దానికి కట్టుబడి ఉండవలెను. నీ ఆలోచన, మనస్సు ఎక్కడికి పోకూడదు. అయితే ప్రభువు ఏమి బోధించుచున్నాడో, దానియందే మనస్సు ఉంచవలెను. అనేకమైన ఆలోచనలకు లోనగుటకంటే ప్రభువు చెప్పుదానిని ఆలకించుము.

ప్రభువు మంచి జీవితమును కోరుకొనుచున్నారు. మనము అనుదినము జీవమరణములను గూర్చి ఆలోచిస్తూనే ఉంటాము. అదే సంగతి ఏదేను తోటలో జరిగినది. ఆదాముకు దేవుడు తెలియును. చాలామంది జనులు ఏదేను తోటలో ఉన్నారు. ఏదేను తోటయే దేవుని రాజ్యము. మనమందరము తిరిగి జన్మించి తోటలో నివసింపనున్నాము. ప్రతిఒక్కరు దేవుని రాజ్యములో కూర్చొని యున్నాము. మన పౌరసత్వము దేవుని రాజ్యమునందున్నది. పౌలు చెప్పునదేమనగా ''నేను ఈలోకసంబంధముగా చచ్చినవాడనైతిని" అంటున్నాడు. అతడు లోకములో ఉన్నాడు గాని లోక సంబంధిగా లేడు.

ఆదికాండము 2:16,17 మరియు **దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలమును నీవు నిరభ్యంతరంగా తినవచ్చును.** ఆది 2:17. **అయితే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలమును తినకూడదు. నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికి ఆజ్ఞాపించెను.** ప్రభువు ఒక ఆజ్ఞను ఇచ్చియున్నాడు. ఆయన చెప్పెను. "అన్ని తోటఫలములను తినవచ్చును". (మనము ఒకరినొకరము క్రీస్తులో పోషించబడగలము) దేవుని రాజ్యములో ఉన్నటువంటి ప్రతి చెట్టునుండి కూడా ఆత్మ ఫలమును భుజించవచ్చు. నీవు సరియైన ఫలము కలిగియుండక పోతే దానిని నేను భుజించలేను. నీకు కోపము మరియు చేదైన జీవితముంటే నేను నీ కొరకు ప్రార్ధన చేయుదును. అయితే దేవుడు ఆ చెట్టు ఫలములన్నిటిని తినవచ్చును అనెను. ఆయన ఒక విషయాన్ని బోధించాడు. నీతోటను కాయుము అని ఆయన చెప్పెను. తోట అనగా నీ మనస్సు. ఇచ్చట నుండియే సమస్త ఆలోచనలు, పోరాటములు మరియు సమస్యలు వచ్చును. నీ మనస్సులో సమస్యలున్నాయి. నీవు ఈ విధముగా చెప్పవచ్చును. "సహోదరి జాయిసీ, నా సమస్యలన్నీ నాకు బయటనుండి వచ్చినవే అని నీవు చెప్పవచ్చును. అలా కానేకాదు. నీ సమస్యలన్నీ నీ మనస్సునందే ఉన్నవి. నీకు వెలుపల యే సమస్య లేదు. అన్నియు నీ మనస్సులోనే ఉన్నవి. వాటిని చూచే విధానము, పద్ధతియే సమస్యగా యున్నది. వాటిని నీవు దేవుని చేతిలో పెట్టినట్లయితే ఆయనే నిన్ను నడిపించును. మరియు నిన్ను నీ ఆలోచనలన్నింటిలోను తోడుకొని వెళ్ళును. ఆయన చెప్పెను– "నీ తోట కాయుము. మరియు దానిని మేపుము" నీవు నీ మనస్సును కాచుకొనవలెను. అది నిజమేకదా! కొన్నిసార్లు ఆ మనస్సు నీ ఆలోచనలన్నింటిని తిరిగి నీతో చెప్తున్నపుడు **నేను నీ దేవుడనని తెలుసుకొని, నిర్మలముగా ఉండుము** అనే మాటను నీవు చెప్పవలసి ఉంది. నీ జీవితంలో సంతోషాన్ని సమాధానాన్ని తీసుకువచ్చే ఆలోచనలనే చేయుము. ఒకవేళ అది కాకపోతే వాటిని తీసివేయుము. నీవు అలా తీసివేయలేనప్పుడు నీవు క్రీస్తు దగ్గరకు వెళ్ళి ఆయనతో సహవాసము చేయుము. ఎందుకంటే క్రీస్తు జీవమై యుండగా నీవు ఆయన నుండి వేరుచేయబడవు. ఒకవేళ నీవు వేరుగా ఉన్నావని నీవనుకోవచ్చును. కానేకాదు. నీవు కేవలము ఆయనతో సహవాసము చేయుము. ఆయనను స్తుతించుము. అప్పుడు నీ మనస్సులో ఉన్న ఈ లోక తలంపులు క్రీస్తు జీవముచేత మ్రింగివేయబడి నీకు శాంతి, ఆనందము నీ మనస్సులోనికి వచ్చును. దేవుడు ఆదాముతో ఆదామా! నేను నిన్ను ఒక మరమనిషిగా చేయుట లేదు, కాని రెండు మార్గములను నీ ముందుం చియున్నాను. మానవుడు తన హృదయమంతటితో నన్ను ప్రేమించి జీవితకాలమంతయు నన్ను సేవించి తన హృదయములో నన్ను స్మరించును. అయితే మానవుడు నా ఆలోచనలకు, తలంపులకు మరియు అభిప్రాయములకు కట్టుబడి యుండి తన జీవితకాలమంతయు ఏదేను తోటలో చల్లగానున్న పగలులో తన ఆత్మయందు ఆనందించవలెను. దీనినే దేవుడు ఆదాముతో చెప్పియున్నాడు. ఆయన చెప్పినదేమనగా! నీవు ఇక ఏమాత్రమును మరణ మార్గములలోనికి పడనవసరం లేదు. నీవు ఆ పాడైన మార్గములో పడనవసరం లేదు. కాని ఆదాము, నేను నీకు స్వేచ్ఛను ఇచ్చియున్నాను.

ఒకవేళ దేవుడు ఆ ఒక్క ఆజ్ఞ ఇవ్వకపోతే అప్పుడు మానవుడు ఎక్కువకాలం జీవించియుండును. వారు పడిపోకమునుపు మరణము మరియు పాపము ప్రవేశించలేదు. దేవుని వాక్యము ఇలా చెప్పుచున్నది **"ఒక్క మనుష్యుని ద్వారా**

**పాపము ప్రవేశించెను"** దీనినే రోమా 5:12 లో చెప్పబడెను, **"అట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణము లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మను ష్యులందరు పాపము చేసినందున మరణమందరికి సంప్రాప్తమాయెను"** ఆ ఒక్క మనుష్యుడు ఆదాము. ఆత్మీయ మరణము మరణమును, దుర్నీతిని మనచుట్టూ తీసుకుని వచ్చినది. రోమా 5:17లో చెప్పినట్లు **"మరణము ఒకని అపరాధమువలన వచ్చినదై ఆ ఒకని ద్వారానే ఏలినయెడల, కృపాబాహు ళ్యమును, నీతిదానమును పొందువారు జీవముగలవారై మరినిశ్చయముగా యేసుక్రీస్తను ఒక్కని ద్వారానే యేలుదురు"** మన జీవితములో క్రీస్తు ఎల్లకాలము పరిపాలించవలెనని ఆశించుచున్నాడు. ఆదామునకు ఎదురుగా రెండు మార్గములు సిద్ధపరచ బడెను. జీవవృక్షము మరియు మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షములను తోటమధ్య ఉంచెను. ఒకవేళ నీవు మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును లోకానుసారమైన మనస్సు, స్వచిత్తము మరియు పంచేంద్రియములకు సంబంధించినదని నీవు అర్ధము చేసుకుంటే, జీవవృక్షము దేవుని ఆత్మ, యేసుక్రీస్తు మరియు జీవాహారముగా నీవు అర్ధము చేసుకొనవచ్చును. అపుడు నీవు శరీరానుసారము కాక ఆత్మానుసారమైన వాటిలో నడుచుటకు బలపర్చబడుదువు. దేవుడు ఆదాముకు ఒక తరుణము ఇచ్చియున్నాడు. దేవుడు చెప్పెను. "ఈ దినము నీముందు జీవమరణములు ఉంచియున్నాను''. మరణమనగా మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షము. జీవవృక్షము అనగా యేసుక్రీస్తును పొంది ప్రభువు ఆత్మలో కొనసాగుతూ నీ జీవితములో ప్రభువైన యేసుక్రీస్తుకు పూర్తిగా అప్పగించు కొనుట. నీ జీవితములోని ప్రతి భాగమును ఆయన అధికారమునకు అప్పగించుకున్నట్లయితే నీవు ఇప్పుడే సంపూర్ణముగా రూపాంతరము పొందుదువు. అప్పుడు రూపాంతరము చెందిన నీ శరీరమును నేను చూడగలను. నీవు సంపూర్ణముగా నీ లోచనలను, నీవు పలికే ప్రతిమాట ఆయన ఆధీనములో పెట్టబడినపుడు నీ శరీర అవయవములన్నియు యేసు రూపాంతరము పర్వతముపై పొందిన అనుభవమును అవి పొందును. విధేయతలోనికి రావడానికి ఏడు విధములు కలవు. ఏడు అనగా సంపూర్ణం మరియు పరిపూర్ణమైన సంఖ్య. ఆత్మ క్రీస్తుతో ఐఖ్యమై సంపూర్ణ విధేయతలోనికి రావాలి.

మనకు తెలిసి చేసిన ప్రతి కార్యము విషయంలోను మనము బాధ్యత వహించవలసినదే. మనకు తెలియనివాటి కొరకు మనము బాధ్యులముకాము. దేవుడు ఆయన మార్గములలో మనము నడువవలెనని ఆయన ఆశించుచున్నాడు. మనము జీవమును ఎన్నుకొనవలెనని ఆయన కోరుచున్నాడు. యేసు చెప్పెను- నేను మీయొద్దకు జీవమునిచ్చుటకు, సమృద్ధి జీవమునిచ్చుటకు వచ్చితిని. ఆయన జీవములో ఎంత ఎక్కువగా నడుస్తామో అంత ఎక్కువ సమృద్ధి జీవము అనుభవించ గలము. క్రీస్తులో మీరు అనుభవిస్తున్న సమృద్ధి జీవము ఇతరులకు పరిచర్యచేయుటకు వారి యొద్దకు ప్రవహించును.

యిర్మియా 21:8లో చెప్పినట్లు ఈ ప్రజలతో నీవిట్లనుము, **''యెహోవా సెలవిచ్చునదేమనగా, జీవమార్గమును, మరణమార్గము నేను మీ యెదుట పెట్టియున్నాను.** ఆయన ఏదేను తోటలో ఇచ్చినట్లుగా రెండుమార్గములు మన యెదుట పెడుతున్నాడు. ఆదాముతో దేవుడు జీవమార్గమును గురించి, దుర్నీతి మార్గమును గురించి చెప్పియున్నాడు. సర్పము హవ్వ దగ్గరకు వచ్చేంత వరకు ఆదాము పాపములో పడియుండలేదు. సర్పము చిన్నస్వరముతో మోసము చేయుటకు వచ్చెను. సర్పము ఈ లోకాను సారమైన ఆలోచన మరియు లోకానుసారమైన స్వభావమును బట్టి క్రియ చేయును. సర్పము మీ ఆత్మలోనికి రాదు. ఎందుకంటే క్రీస్తు నీ ఆత్మలో ఉన్నాడు కావున ఆయన శోధింపబడడు. నీలో ఉన్న నీ మనస్సు శోధింపబడుతుంది. ఈలోకానుసారమైన ఆలోచనలు, ఉద్దేశ్యములు మరియు నిర్ణయములు యుక్తకరమైన సంగతులు మీ మనస్సునుండి రప్పించును. దేవుడు నీవు చేయు ప్రతిపనిలోను, నీవు తీసుకునే ప్రతి నిర్ణ యములోను ఆయన కలుగజేసుకోవాలని ఆశిస్తున్నాడు. నీ ప్రణాళికను బట్టి కాక ఆయన ప్రణాళిక ప్రకారము ఉండాలని ఆయన ఆశిస్తున్నాడు. అనుదిన జీవితములో దేవుడు మహోన్నతుడుగా ఉండాలని ఆశిస్తున్నాడు. దేవుడు నిన్ను లేపి ఉదయకాల శుభములు చెప్పి అవునండి ఈదినము నీ కార్యములు చేయటానికి నేనున్నాను అని అంటున్నారు. అంతిమముగా దేవుడు నీ మనస్సును ఆయన స్వాధీనములోనికి తీసుకొని నీ స్వచిత్తమును తొలగించి, ఆయన చక్కని మెల్లని స్వరమును నీవు వినునట్లు చేయును. నీవుచేయు ప్రతిపనియందు ఆయనే చేయునట్లు నీవు అవకాశమిస్తే నీవు ఆనందము, జీవమును మరియు శాంతిని పొందుకొందువు. నీ స్వంత ఆలోచనలు నీ స్వంత అవకాశములు నీవే తీర్మానిస్తే వాటిలో జీవము, శాంతి ఉండవు. తప్పనిసరిగా వాటిలో నిరుత్సాహము, ఆదుర్దా మరియు ఆలోచనలతో నిండి ఉందువు.

ఆయన ఆరంభములో ఒక మార్గమును సిద్ధపరచియున్నాడు. అదే విషయాన్ని ఇశ్రాయేలుకు ఆయన చెప్పియున్నాడు. నూతన నిబంధనలో రెండు ఆజ్ఞలు గురించి నీవు చూస్తావు. ఆ రెండు ఆజ్ఞలు సమస్తమును నెరవేర్చును. **"నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననియు వ్రాయబడియున్నది. లూకా 10:27** ఈ రెండు సంగతులను చేస్తే నీ జీవితములో ధర్మశాస్త్రము నెరవేరినట్లే. దీనిని వింటున్నావని నేననుకుంటున్నాను.

ఇప్పుడు నేను సమానముగా తీసుకొని వస్తున్నాను. కొన్నిసార్లు దేవుడు దేనిని జీవముగా పిలుస్తాడో అది నాకు భయంకరమగును. యోబును చూడుము. దేవుడు చెప్పెను. యోబు నేను నీకు రెండు సంగతులు రప్పించాలని అనుకుంటున్నాను. యోబు నిన్ను నా స్వభావములోనికి రప్పించుకొంటున్నాను. కాబట్టి యోబు నేను సాతానును రప్పించి నిన్ను శుద్ధి చేయుదును. వానిని నీ జీవితములోనికి రప్పించి నిన్ను, నీ కుటుంబమును మరియు నీ మందంతటిని తీసివేయబోవుచున్నాను. ప్రతిఒక్కరు దానిని చూచి ఇలా అందురు. అది మరణము. దానిలో జీవము లేదు. ఇది యోబునకు ఎందుకు జరగవలెను? యోబు శరీరమంతా కురుపులతో నిండియుండెను. అవి ఎంత బాధకరమైనవో నీకు తెలియును. ప్రతిఒక్కరు యోబువైపు చూస్తూ ఇలా చెప్పిరి. అతడు ఏమి చేసెను. అతడు ఏమి చేసియుండెను. అతడు దేవుని యెడల ఏదో చెడు చేసినందున అతనికి అలాగు జరిగెను. కాని అతడు ఏమి చేసెను? అతడు ఏమియు చెయ్యలేదు. దేవుడు ఏమి చేసియున్నాడో నీవు గమనించుచున్నావా? ఆయన యోబును పరీక్షించుచున్నాడు. తాను ఏమైయుండెనో యోబునకు చూపించుచున్నాడు. అతనిలో ఉన్న మంచిచెడులను గూర్చి దేవుడు యోబునకు తెలియచేయు చున్నాడు. మంచి చెడులు రెండును సమానముగా వెళ్ళును. క్రీస్తుకు సంపూర్ణవిధేయతలోనికి నిన్ను తీసుకుని రావడానికి దేవుడు మరణమార్గమును ఎన్నుకొని నీలో పనిచేయును అనగా నీ స్వచిత్తము మరణించునట్లుగా ఆయన క్రియ చేసి నూతన జీవితముయొక్క ఆనందములోనికి నిన్ను నడిపించును. మరణము మరియు జీవము కలిసి పనిచేయును. దేవుడు అంధకారమును మరియు రాత్రిని కూడా ఒకేలా చూచుచున్నాడు. కీర్తన 139:12 **చీకటియైనను నీకు చీకటి కాకపోవును. రాత్రి పగటివలే నీకు వెలుగు ఉండును. చీకటియు వెలుగును నీకు ఏకరీతిగా ఉన్నవి.** ఇక్కడ ఒక ఉదాహరణ ఉన్నది. చాలామంది ప్రజలు బయలుదేవతను పూజించుదురు. దేవుడు చెప్పిన వాటన్నిటికి వ్యతిరేకముగా వారు చేయుదురు. బయలును పూజించిన 450మంది ప్రవక్తలు వారికుండిరి. ఎలీషా ప్రభువు యెదుట నిలువబడెను. ఆ కాలములో దేవుని తీర్పు ఆ ప్రజలపై వచ్చేలాగున ప్రవక్తకు దేవుని స్వరము వినబడెను. దేవుడు ఎలీషా ద్వారా ఆ ప్రజలతో మాట్లాడుటకు మూడు సంవత్సరములు పట్టునని దేవునికి తెలియును. ఇదే పనిని దేవుడు ప్రపంచమంతటను జరిగించుచున్నాడు. దేవుడు ఆయన తీర్పు ద్వారా తప్పును సరిచేయుచున్నాడు. మానవుడు దేవునిని ఆయన మహిమను మరియు ఆయన శక్తిని మహిమపర్చునట్లు ఆయన చెప్పే దానిని మానవుడు వినునట్లుగా చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడు. దేవుడు ఆయన రాజ్యమును ఆయన ప్రేమను, ఆయన జీవమును మరియు ఆయన శాంతిని మనుష్యునికి ఇచ్చియున్నాడు. ఆయనకున్న దంతయు మనకు ఇచ్చియున్నాడు. ఎందుకంటే ఆయన మానవులందరి కొరకు సిలువమీద చనిపోయెను. 1రాజులు 17:1 **అంతట గిలాదు కాపురస్థుల సంబంధియు, తిష్బీయుడైన ఏలియా అహాబునొద్దకు వచ్చి ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నా మాట ప్రకారముగాక, ఈ సంవత్సరములలో మంచైనను, వర్షమైనను పడదని ప్రకటించుచున్నాను.**

1రాజులు 18:17-22 **అహాబు ఏలియాను చూచి ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువాడవు నీవే కావాయని అతనితో అనగా, అతడు నేను కాను, యెహోవా ఆజ్ఞలను గైకొనక బయలుదేవతను అనుసరించిన నీ తండ్రి ఇంటను, ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువారై యున్నారు. అయితే ఇప్పుడు నీవు ఇశ్రాయేలువారి నందరిని యెజెబెలు పోషించుచున్న బయలుదేవత ప్రవక్తలు 450మందిని అషేరాదేవి ప్రవక్తలైన 400 మందిని నావద్దకు కర్మేలు పర్వతమునకు పిలువనంపుమని చెప్పెను. అహాబు ఇశ్రాయేలువారందరి యొద్దకు దూతలను పంపి ప్రవక్తలను కర్మేలు పర్వతమునకు సమకూర్చెను. ఏలియా జనులందరి దగ్గరకు వచ్చి ఎన్నాళ్ళమట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు. యెహోవా దేవుడైతే వానిననుసరించుమని ప్రకటన చేయగా జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక మాటయైనను వలుకకపోయిరి.**

**అప్పుడు ఏలియా యెహోవాకు ప్రవక్తలైనవారిలో ఒకడినే శేషించియున్నాను. అయితే బయలునకు ప్రవక్తలు 450 మంది ఉన్నారు అనెను.**

ఈ దినములలో ప్రతిఒక్కరు ఎక్కువ కాలము జీవించాలని ప్రయత్నము చేస్తున్నారు. ఆహారనియమములు, అభ్యానములు అనే తలంపులు ఆలోచించుచున్నారు. అయితే మన దేవుడైన యేసుక్రీస్తు జీవజలమును ఎవ్వరూ గమనించుట లేదు. ఇక్కడ నేను మాట్లాడు విషయమేమిటంటే ప్రభువు, ఆయనతో నడుచు పరిపాలన గూర్చి మరియు అనేక సంగతుల యెడల వివిధ రకములైన మనోభావములు కలిగి యుందురు. అవును, మనము అనేక సంగతులు గూర్చి పరిచర్య చేయుదుము కాని మన మనస్సును వాటి పై కేంద్రీకరించము. అనేకవిధములుగా దేవుడు నీలో పనిచేస్తూ ఇతరుల జీవితాలలో ఉన్న అంధకారమును పారద్రోలునప్పుడు అది జీవము మరియు ఆనందము యొక్క మార్గమైయున్నది.

నెహెమ్యా 8వ అధ్యాయములో దేవుడు నాకు మరికొన్ని వచనములిచ్చియున్నాడు. నీ జీవితములో వాటిని ఉపయోగించుటకు ఆరంభించుము. ఎజ్రాను ఉపయోగించిన ఆ దినములలో, మోషే ధర్మశాస్త్రమును ఇశ్రాయేలీయులు అందరూ వచ్చి వినవలసిందిగా ఆజ్ఞాపించెను. వారందరు వచ్చి వారి యాజకులు చెప్పేది వినవలెనని మోషే ఆజ్ఞాపించెను.

దేశములన్నియు ఈ జీవమును గూర్చిన ధర్మశాస్త్రమును వినవలసిన దినము వచ్చుచున్నది. ప్రతి ఒక్కరి జీవితానికి సంబంధించిన జీవగ్రంథమును ఆయన తెరవబోవుచున్నాడు. ప్రకటన 20వ అధ్యాయములో దేవుడు జీవగ్రంథమును బట్టి తీర్పు తీర్చబోవుచున్నాడు.

జీవగ్రంథము అనగానేమి? జీవగ్రంథము దేవుడైయున్నాడు. జీవగ్రంథము దేవుని స్వంత గ్రంథము, దానిని ఎవ్వరూ కూడా తాకలేరు లేక పాడుచేయలేరు. జీవగ్రంథము ప్రతి మనుష్యునిలో ఉండును. ఎందుకంటే అది దేవుడు మరియు యేసుక్రీస్తు. జీవగ్రంథములో నుండి మానవుడు తీర్పు తీర్చబడును. ప్రస్తుతము ప్రజలందరు చట్టములో ఏమి వ్రాయబడెనో వచ్చి వినుటకు పిలువబ డుచున్నారు. చట్టము శిక్షావిధిని తెచ్చును. మోషే ధర్మశాస్త్రములో చేయవలసినవి మరియు చేయకూడనివి తెలియజేయబడినవి. జీవగ్రంథమైతే దేవుని గూర్చిన మనస్సాక్షియు, దేవుని గూర్చిన జ్ఞానమును తెలిసికొనుటకు మరియు ఆయనతో సహవాసమును కలిగియుండాలనే కోరికను కలిగించును. యేసు జీవగ్రంథమును తెరుచును.

మోషే ధర్మశాస్త్రమునకు మరియు జీవగ్రంథమునకు వ్యత్యాసము కలదు. యేసుక్రీస్తు ఆ ధర్మశాస్త్రమును నెరవేర్చినవాడాయెను. కావున మనకు జీవగ్రంథము ఉన్నది. మరియు జీవగ్రంథము నూతన నిబంధనలో ఉన్నది. ఈ గ్రంథములో నుండి దేవుని మార్గములను గురించి చదువుతుంటే ప్రజలు వినుటకు వచ్చిరి. ప్రజలు జీవగ్రంథము నందు ఆశ కలిగి వింటున్నారు. 7వ వచనములో ఎజ్రా గ్రంథమును తెరచి ప్రజలు వారి స్థానమునందు నిలువబడి ఆ చట్టమును అర్థము చేసుకొనుటకు కారణమాయెను.

ప్రకటన 1:16 **మహిమయు, ప్రభావమును యుగయుగములకును కల్గునుగాక! ఆమేన్! ఆయన మనలను తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసెను.**

ఇదియే ప్రభువు చేయుచున్నాడు. ఆయన రాజ్యమును యాజకులు, లేవీయుల క్రమము చొప్పున కాక మెల్కెసెదెకు క్రమముచొప్పున లేపుచున్నాడు. హెబ్రి 7వ అధ్యాయములో చెప్పినట్లు మెల్కెసెదెకు క్రమము అనగా శాంతి , నీతియును మరియు జీవమునైయున్నది. అది యేసుక్రీస్తు అని మనకు తెలియబడుచున్నది. యేసుక్రీస్తు విడుదల చేసిన ఈ క్రమము చొప్పున మనము ఆయనతో సహవాసము, ఐక్యత కలిగియుండి ఆయనయందు మనము ఉండగలగాలి. మనలో దేవుడు నివాసము కొట్టుకొని యున్నాడు. చట్టము ప్రకారము అయితే దేవుడు మన హృదయంలో లేడు. ఆయన ఎక్కడో ఉన్నాడు. జీవగ్రంథము ప్రకారము మనము పరిశుద్ధాత్మ తో నింపబడినపుడు దేవుడు తన్నుతాను మనలో నివాసమేర్పరచుకొనును. జీవగ్రంథమును తెరచినప్పుడు ప్రజలు వారి వారి స్థానములలో నిలిచి, ధర్మశాస్త్రమును అర్థము చేసుకొనటానికి కారణమైరి. క్రీస్తునందు ఆధారపడి ఆయనను నిజముగా వెదకువారు శరీరానుసారమైన మనస్సును బట్టి కాక క్రీస్తు ద్వారా దేవుని వాక్యాన్ని బోధించడానికి నిలువబడే దేవుని సేవకులు ఆయన కొరకు దొరికినట్లయితే అది ఎంతో గొప్ప విషయం. చాలా కాలము క్రితం స్త్రీ ని గురించిన కొన్ని విషయాలను మనము విన్నాము. నేను ప్రకృతిరీత్యా స్త్రీ గూర్చి మాట్లాడుట లేదు. స్త్రీ అనగా మనస్సు. మనము మనస్సును గరించి అనేక సంగతులు వినియున్నాము. నెహెమ్యా 8:9 నుండి వారు దేవుని మార్గాలను నేర్చుకున్నట్లుగా, మనము దేవుని మార్గాలను నేర్చుకొనుటకు గాను క్రీస్తు ఆత్మ నుండి అనేక విషయములను మనము వినవలెను. నెహెమ్యా 8:9 **జనులందరు ధర్మశాస్త్రపు గ్రంథపు మాటలు విని ఏడ్చు మొదలు పెట్టగా అధికారియైన**

**నెహెమ్యాయు యాజకుడును శాస్త్రియునగు ఎజ్రాయును జనులకు బోధించు లేవీయులును మీరు దుః ఖపడవద్దు. ఏడ్వవద్దు. ఈ దినము మీ దేవుడైన యెహోవాకు ప్రతిష్టిత దినమని జనులతో చెప్పిరి.** మోషే చేత వ్రాయించబడిన ధర్మశాస్త్రములో మనుష్యులు దేవుని యెదుట యోగ్యత లేనివారుగా తెలియజేస్తుంది. జీవపు గ్రంథము నీజీవితంలో నీవు చేసిన ప్రతి తప్పిదములు ఒప్పింపజేయుచున్నది.దేవుని ప్రేమకు లోబడి మీ తప్పిదములు ఒప్పుకొనుట వలన మీకు ప్రేమ, ఆనందము మరియు శాంతిని ఇచ్చి మీ జీవితములో తప్పిదములను తీసివేయును. నీవు చీకటిని ప్రేమించినప్పుడు వాటికి అనుభవించవలసిన శిక్షను అది తొలగించును. జీవగ్రంధమునకు ధర్మశాస్త్రమునకు చాలా వ్యత్యాసముంది. యోహాను 3:19 **ఆ తీర్పు ఇదే. వెలుగు లోకములోనికి వచ్చెను, గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి.**

మోషే ధర్మశాస్త్రగ్రంధము క్రింద ధర్మశాస్త్ర గ్రంధపు మాటలు ప్రజలు వినగా వారు ఏడ్చుచుండగా మీరు ఏడ్వవద్దని దుః ఖపడవద్దని ప్రజలందరికి వారు ఉద్భోదించిరి. 10వ వచనము **మరియు అతడు వారితో ఇట్లనెను. పదండి, క్రొవ్విన మాంసము భక్షించుడి. మధురమైనదాని పానము చేయుడి. ఇది వరకు తమ కొరకు ఏమియు సిద్ధముచేసికొనని వారిని వంతులు పంపించుడి. ఏలయనగా ఈ దినము ప్రభువుకు ప్రతిష్టితమాయెను. మీరు దుఃఖపడకుడి. యెహోవాయందు ఆనందించుట వలన మీరు బలమొందుదురు. 11 అలాగున లేవీయులు జనులందరిని ఓదార్చి మీరు దుఃఖము మానుడి. ఇది పరిశుద్ధ దినము. మీరు దుఃఖపడకూడదని వారితో అనిరి. 12 ఆ తరువాత జనులు తమకు తెలియజేయబడిన మాటలన్నిటిని గ్రహించి తినుటకును, త్రాగుటకును లేనివారికి వలహారములు పంపించుటకును, శుభ్రముగా ఉండుటకును ఎవరి ఇండ్లకు వారు వెళ్ళిరి.** వారు గుడారముల పండుగలోనికి వెళ్ళిరి. అక్కడ జరుగుచున్న పండుగకు అనేక దేశముల ప్రజలు వత్తురు. ఆ పండుగ అన్ని పండుగలకంటే ఉత్తమమైనది. యేసుక్రీస్తు కల్వరి సిలువనందు నెరవేర్చిన పండుగ. దేవుడు ఇశ్రాయేలీయులకు 15 వ రోజున వచ్చి విశ్రాంతిగా ఉండాలని చెప్పిన పండుగ. 15 అనగా విశ్రాంతి. ఆ పండుగకు వచ్చిన వారు వారి ఉద్యోగములను గూర్చి కంగారుపడవలసిన పని ఉండదు. అక్కడ వారికున్న సమస్యలు మరచిపోవలెను. 7 దినముల వరకు వారు కూర్చొని వారు దేనిని గూర్చియు కంగారుపడకుండా దేవునిని ఆరాధిస్తూ ఆనందంతో నింపబడే సమయము. వారు విశ్రాంతి తీసుకుంటూ, దానిలో ఆనందమును కలిగియుండిరి. అది వారి జీవితములో ఆనందము, జీవము మరియు సమాధానపండుగై యున్నది. యేసుక్రీస్తు నీ లోనికి వచ్చినప్పుడు ఆయనను నీ స్వంత రక్షకునిగా అనుభవించినప్పుడు దేవుడు తనకు తానుగా నీలో నివాసము ఏర్పరచుకొని నీయందు ఆయన నివసించును అని గ్రహించాలి. మన జీవితములలో ఈ పండుగ అనుదినము జరిగించవలెను. ఈ సందేశము సంపూర్ణంగా గ్రహించినట్లయితే మరియు ఈ సందేశం ప్రకారం నడిస్తే ఇక ఎన్నడును సణుగుకొనుటయు, దుః ఖపడుటయు మరియు పిర్యాదు చేయుటయు ఉండదు. అనుదినము దేవునిని గూర్చిన ఆరాధనయందు ఈవిధమైన సంబంధమును ఆయనతో కలిగియుందువు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ సమస్యతో నీవు ఈ విధంగా చెప్పగలగాలి– ఈ సమస్యను దేవుని మార్గములో నేను ఆలోచించుచున్నాను. ఈ క్లిష్టపరిస్థితిలను ఎదుర్కొనునపుడు దేవుడు సమస్తమును ఆనందముగా ఎంచుకొనుమని చెప్పెను. అన్నింటియందు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుము. ఎందుకంటే అది దేవుని చిత్తము. సణుగుకొనుట, ఫిర్యాదు చేయుట మరియు దుఃఖించుట అనేది సాతాను రాజ్యానికి సంబంధించినది. ఎప్పుడైతే పర్ణశాలల పండుగను ప్రతిదినము ఆచరించడానికి సాధన చేస్తానో అప్పుడు మొదట దేవుని రాజ్యాన్ని వెదకడం ప్రారంభిస్తాను మరియు నేను ఆయన జీవపరిపాలనలో నడుచుచు విజయమును పొందుకుంటాను.

ఎవరో నా యెడల ఒక భయంకర కార్యమును చేసిరి. అదే వారికి జరగాలని నేను అనుకుంటాను కాని బైబిలు లో చెప్పబడింది యేమనగా వారిని ఆశీర్వదించాలి గాని శపించకూడదు. నీవు మాటలతో శపిస్తే అది జీవమును కలుగజేయదు.వారు యేవిధంగా ఉండాలని నీవు ఆశిస్తున్నావో, వారు యేమి చేయాలని నీవు ఆశిస్తున్నావో అది వారు చేయకపోయినట్లయితే నీవు వారి మీద కోపపడతావు. కాని అలా చేయకూడదు. నీవు వారి విషయమై దేవుని అడగాలి. ప్రభువా నీవు కుమ్మరివి, నీవు అతనిని రూపు దిద్దుతున్నావు అని చెప్పాలి. ఇది జరగడానికి క్షమాపణ మంచిగా పనిచేయును. ఒకవేళ వారికి వ్యతిరేకముగా ఏదైనా జరుగకూడనిది నీలో జరుగుతుంటే అది జరగనియ్యకుండా చూచుకొనవలెను.

కీర్తన 12:1లో చెప్పినట్లు **యెహోవా నన్ను రక్షించుము.** ఈ మాటను నీవు ఎన్నిసార్లు చెప్పలేదు? ఎప్పుడైనా దేవుడు నిన్ను నిస్సహాయస్థితిలో నుంచియున్నాడా? ప్రభువు మనలను ప్రేమించును. సహాయముకొరకు మనము ఆయనను పేరుపెట్టి పిలుచునట్లుగా ఆయన మనలను నిస్సహాయ స్థితిలో ఉంచుతాడు. ప్రతి దానికొరకు మనము ప్రభువుపై ఆధారపడునట్లుగా ఆయన మన కొరకు సహనముతో కనిపెట్టుచున్నాడు. కొన్నిసార్లు గర్వము మరియు స్వార్థము మధ్యలో వచ్చును. కీర్తన 12:1 **యెహోవా నన్ను రక్షింపుము. భక్తిగలవారు లేకపోయిరి. విశ్వాసులు నరులలో నుండకుండా గతించిపోయిరి. 2 అందరు ఒకరితో నొకరు అబద్ధములాడుదురు. మోసకరమైన మనస్సు గలవారై ఇచ్చకములాడు పెదవులతో పలుకుదురు.** వారు ద్విమనస్సు కల ప్రజలు. కొన్నిసార్లు వారు క్రీస్తు మనస్సుతో మాట్లాడుదురు. మరికొన్నిసార్లు లోకానుసారమైనవారుగా మాట్లాడుదురు. 3 వ వచనము **యెహోవా ఇచ్చకములాడు పెదవులన్నిటిని, బింకములాడు నాలుకలన్నింటిని కోసివేయును. 4 మా నాలుకలచేత మేము సాధించెదము. మా పెదవులు మావి. మాకు ప్రభువు ఎవడని వారనుకొందురు.** సర్పము తన నాలుకను బయటపెట్టి పైకి లేచును. నాలుకయందు ఎంతో విషమున్నది. మనము అనేక ప్రజల కొరకు ఎన్నో సంగతులు చెప్పుకోగలము. కాని చెప్పజాలము. ఎందుకంటే మన నోటి ద్వారా ఎన్నో సంగతులు బయలుపడును. నీకు కోపం వచ్చినప్పుడు నీవు మాట్లాడకుండా ఉండుము. అలా మాట్లాడినట్లయితే నీ కొరకు నీవు నరకము సృష్టించుకొందువు. నీవు దేవునిపై ఆనుకొని నీనోటిలో ఏమాటలు ఉంచాలో ఆయననే జరిగించనిమ్ము. 6వ వచనములో ఇలా చెప్పబడి యున్నది. **యెహోవా మాటలు పవిత్రమైనవి. అవి మట్టిమూసలో ఏడుమారులు కరిగి ఊదిన వెండియంత పవిత్రములు.**

పౌలు 2వ కొరింధి 4:8లో చెప్పియున్నాడు. **ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము. అపాయములో నున్నను కేవలము ఉపాయములేనివారము కాము. 9 తరమబడుచున్ననను దిక్కులేనివారము కాము. పడద్రోయబడినను నశించువారము కాము. 10 యేసుయొక్క జీవమార్గమునందు ప్రత్యక్షపరచబడుటకై యేసుయొక్క మరణభారమును మా శరీరమందు ఎల్లప్పుడును సహించుకుని పోవుచున్నాము.** ఈ శరీరమందు మరణమైన ప్రభువైన యేసును ఎందుకు, ఎల్లప్పుడు ఎత్తుకొనవలెను? అప్పుడు ప్రభువైన క్రీస్తు జీవము మన శరీరములయందు ప్రత్యక్షమగును. యోబు మరియు పౌలు శ్రమలగుండా వెళ్ళిరి. ఆ విధంగానే మన ద్వారా క్రీస్తు మహిమపరచబడే స్థలమునకు దేవుడు మనలను తీసుకొని వచ్చును. దేవుడు అగ్నిలాంటి పరిస్థితుల ద్వారా మరియు స్థితిగతుల ద్వారా నడిపించుట వలన క్రీస్తు యొక్క జీవము మనలో బయలు పర్చబడును.

అవిధేయత మరణముతెచ్చును. విధేయత జీవమునిచ్చును. ప్రతి ఒక్కరము తప్పిదములు చేయుదుము. ఆ తప్పిదముల ద్వారా తప్పిదములు సరిదిద్దుకొనుట నీవు నేర్చుకున్నట్లయితే అది నీకు జీవము నిచ్చును. మనము నేర్చుకొనకుండా ఆ తప్పిదములే చేస్తూ ఉంటే ప్రభువు చివరి సందేశము నీకు వచ్చేవరకు అవిధేయుడవై తప్పిదములే చేయుదువు. ఆయన చెప్పినవాటిని నేర్చుకొని చేస్తే జీవమును పొందుదువు.

2కొరింధి 4:10 **యేసుయొక్క జీవము మన శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసుయొక్క మరణభయమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొనిపోవుచున్నాము.** ఒకవేళ నీ జీవితములో గొప్ప సంపాదించినా లేక గర్వించుట మొదలైనప్పుడు ప్రభువు నీ జీవితంలో మరొక మరణమును అనుభవించునట్లు చేయును. **11 ఏలయనగా యేసుయొక్క జీవము కూడా మామధ్య శరీరమునందు ప్రత్యక్ష పరచబడినట్లు సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుచున్నాము.** ఆయన మనందరిలో ఉన్నాడు. ఆయన అన్నింటిలో ఆయన సంపూర్ణత్వమును తెలియ చేయుటకు ఆశపడుచున్నాడు. ఆయన మీయెడల సమస్తమును చేయుచున్నాడు. ఆయన నీ జీవితములో తన్నుతాను బయలు పరచుకొనియున్నాడు. మన కన్నులు లేక మన స్పర్శలు కొన్నిసార్లు తిరుగులాడును. మనము క్రీస్తు మనస్సుతో నడచినప్పుడు అన్ని సమయములలోను విశ్వాసమునందు నిలకడగా ఉందుము. మనము ప్రతి దినము విశ్వాసములో నిలకడగా ఉన్నప్పుడు దేనిని గూర్చియు చింతపడము మరియు నిరుత్సాహపడము. మనము సంపూర్ణంగా దేవుని నమ్మితే ఇక ఎన్నడు దుఃఖము, బాధ మరియు అనుమానము లాంటివి మనలో ఉండవు మరియు ఆయన మనయందుండి ప్రేమ విశ్వాసము నిరీక్షణలోనికి మన మనస్సులను రూపాంతరము చెందించును. ఎల్లప్పుడు ప్రేమ విశ్వాసము నిరీక్షణ కలిగి నడచినట్లయితే నీవు క్రీస్తును తప్ప మరి

యెవ్వరిని చూడలేవు. నీవు యేసును తప్ప ఏ మనుష్యుని చూడవు. నీవు శరీరానుసారమైనది చూడవు. నీవు యేసును మాత్రమే చూచెదవు. అదే రూపంతర పర్వత అనుభవము. అందువలననే ఆయన పేతురు యోహాను మరియు యాకోబును ఎన్నుకొనెను. ఆయన ఆ ముగ్గురిని ఎన్నుకొనెను. ఎందుకంటే ఆ ముగ్గురు పేర్లు విశ్వాసము ప్రేమ నిరీక్షణకు సూచనగా ఉన్నాయి. ఆయన వారిని రూపాంతర పర్వతమునకు తీసుకొనివెళ్ళినప్పుడు వారు ఆయన రూపాంతర సన్నివేశమును చూచినప్పుడు వారు ఈ విధంగా అన్నారు “మనము ఇక్కడ ఉండుట మంచిది”. మనము ఎల్లప్పుడూ కూడా రూపాంతర అనుభవమును కలిగియుండాలని ఆయన ఆశిస్తున్నాడు. మనము ఎల్లప్పుడు జీవము మరియు సమాధానమై యున్నటువంటి క్రీస్తు మనస్సును కలిగి నడుచుకోవాలని ఆయన కోరుకుంటున్నాడు. ఈలోకానుసారమైన మనస్సు క్రీస్తు మనస్సుకు విరోధముగా ఆలోచించి పనిచేయును.

మత్తయి 17:1 **ఆరు దినములైన తరువాత యేసు పేతురు, యాకోబును అతని సహోదరుడైన యోహానును వెంటబెట్టుకొని ఎత్తయిన కొండమీదికి ఏకాంతముగా పోయి వారి ఎదుట రూపాంతరము పొందెను. 2 ఆయన ముఖము సూర్యుని వలె ప్రకాశించెను. ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లవాయెను. 3 ఇదిగో మోషేయు, ఏలీయాయు వారికి కనబడి ఆయనతో మాట్లాడుచుండిరి.**

రోమా 8:5 చెప్పినట్లు **శరీరానుసారులు శరీరవిషయములమీద మనస్సునుంతురు. ఆత్మానుసారులు ఆత్మ విషయములమీద మనస్సునుంతురు.** మీకు ఉద్యోగములు ఉన్నాయి, అనేక విధాలుగా ఆలోచించి చేయవలసిన అనేక పనులు మీకున్నాయి అని నాకు తెలుసు అయితే వాటన్నిటిలోను ఆయన మీకు సహాయము చేయును. ఆయన ప్రతి విషయమునందు సహాయము చేయును. మీరు చేయు ప్రతి పని విషయములోను ఆయన కలుగ చేసుకుని మీకు సహాయము చేసి మిమ్ములను నడిపించును.

కొన్నిసార్లు నేను చేసే వంటకము అభీష్టముగా నుండదు ఎందుకు ప్రభువా అని నేను ప్రభువును అడిగితిని. అప్పుడు ప్రభువు “వంట చేయుటకు నీతో పాటుగా నన్ను తీసుకొని వెళ్ళలేదు” అని చెప్పును. నీ ద్వారా వంట చేయుటకు నీవు నన్ను అనుమతిస్తే నీవు మంచివంటకములు చెయ్యగలవు. అప్పుడాయన మంచి వంట చేయుటకు చక్కని విధానమైన కోడిగ్రుడ్డుతో చేయు వంటకము నేర్పించెను. నేను ప్రభువును సహాయము కోరినపుడు నేను చెప్పితిని దీనిని నేను కలిసిచేయుటకు నాకు సహాయము చేయుము ప్రభువా! అని అనగా అనేక అద్భుతరీతిగా చేయుటకు సహాయమునిచ్చెను. ఒకరోజు మేము చైనా భోజనము తయారు చేసితిమి. దానిని తినుటకు ఆశించి కూర్చుండగా, కొంచెం కూడా మిగిలియుండలేదు ఎందుకంటే నా కుటుంబ సభ్యులు ఆ ఆహారము రుచికరముగా ఉండుట చేత అంతయు భుజించి వేసిరి. కావున దేవుడు మనము చేయు ప్రతిదానియందు ఉండును. దేవుడు ఈ ప్రజలమధ్యకు వెళ్ళి పనిచేయుటకు ఇచ్చిన సమయము బట్టి నీ ద్వారా ఆయన ప్రకాశింపచేయును. పనులు ఎందుకు కావు అని నీవు ఆశ్చర్యపడవద్దు అని ఆయన చెప్పెను. నీవు చేయు పనిలో నన్ను ఆహ్వానించలేదు అని అనును. ఆయన నీ నిర్వాహకుడుగా ఉండడానికి ఇష్టపడుచున్నాడు. బైబిలు చెప్పినట్లుగా **శరీరానుసారులు శరీరవిషయములమీద మనస్సునుంతురు. ఆత్మానుసారులు ఆత్మ విషయములమీద మనస్సు నుంతురు. శరీరానుసారమైన మనస్సు మరణము. ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది.**

రోమా 8:5,6లో ఏంప్లిఫైడ్ వెర్షన్ లో ఈవిధముగా వ్రాయబడెను. **శరీరానుసారమైన ప్రజల ప్రకారము వారి అపవిత్రత, ఆశయాలు అన్నియు శరీరానుసారమైన సంగతులచే వారి మనస్సు నిండి వాటి ఆధీనములోనే ఉందురు. అయితే ఆత్మానుసారమైన ఆశయాలు కలిగినవారు ఆత్మానుసారమైన మనస్సుతో అట్టి ఆశయాలు కలిగి పరిశుద్ధాత్మకు అనుసారమైన సంగతులు కలిగియుందురు.**

జీవవృక్షము క్రీస్తు మనస్సునై యున్నది. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షము ఈలోకానుసారమైనది. బైబిలు చెప్పినట్లు “రండి, మన వివాదము తీర్చుకొందము అని ప్రభువు చెప్పెను. జూయిసీ, నేను లేకుండా ఈ విషయములపై వాదించవద్దు. నేను లేకుండా వీటిపై నీవు వాదించుట లేదా ఆలోచించుట జరిగినట్లయితే అపనమ్మకము, దుఃఖము, భయము, కంగారు నీలో కలుగును. నీవు నా దగ్గరకు వచ్చి మనము కలిసి ఆలోచించినట్లయితే నీవు క్రీస్తుమనస్సునందు నిలచియుందువు మరియు నాఆలోచనలన్నియు నీ మనస్సునందుంచి నీ అడుగుజాడలను నడిపించుదును. నేను దేవునితో చెప్పితిని. కొన్నిసార్లు నీ అధీనములోనికి నా జీవితాన్ని అప్పగించినప్పుడు నేను చాలా ఆటంకపరచబడుతున్నాను కావున నీవే నా జీవితమును నీ ఆధీనములోనికి నడిపించుకొనుము. నాకు ఒక కారు కావాలని నేను కోరుకొను

దినములు జ్ఞాపకము వచ్చుచున్నవి. నేను వెళ్లి ఆ కారును కొనుక్కునేటట్లు ఆయన చేశాడని నీవనుకొనుచున్నావా? లేదు. ఆయన నన్ను నడిపించడానికి నేను అవకాశము ఇవ్వవలసిన అవసరత యేర్పడింది. నిన్ను నడిపించడానికి నీవు ఆయనకు అవకాశమిచ్చినప్పుడు ఆయనే నిన్ను నడిపించి అనేక మార్గములలో వేరువేరు ప్రజలకు వెలుగుచూపుటకు నిన్ను వాడుకొనును. నీకు కావలసినదానిని ఆయన నీకు చూపించాలను కున్నప్పుడు దానిని ఆయన నీకు చూపించును. కొన్నిసార్లు మన మనస్సు ఈవిధంగా చెప్పును. నాకు సెలవు కావాలి. నాకు విశ్రాంతి కావాలి. ఆయన మార్గము చూపే వరకు వేచియుండాలి అనే విషయాలను చాలా క్లిష్ట సమయాల ద్వారా నేను నేర్చుకొనియున్నాను.

జీవమును ఎన్నుకొనుము. దేవుని వశములో ఉండుము. అనేకమంది మీలో ఇక్కడ ఈ విషయాలను నేర్చుకొనుచున్నారు. వాటిని మనము అనుదినము సాధన చేయవలెను.

కీర్తన 16 వ అధ్యాయము చదువుము. అది దావీదును గూర్చి యున్నది. ప్రభువు నన్ను చెడుతనములోనికి మరియు నరకములోనికి నడిపించడు అని చెప్పును. ఆయన జీవమార్గములో నడిపించునని బోధించుచున్నది. జీవమార్గములోనికి నడిపించబడుట జ్ఞానము. మనము నిర్ణయించుకొను నిర్ణయాలలో ప్రభువు జ్ఞానముండవలెను. మనము అన్ని సమయములలో నిర్ణయములు తీసుకొందుము. మనము దేవుని చిత్త ప్రకారముగా ప్రార్థించినపుడు మనము జవాబులు పొందుదుము. ఆయనను నమ్ముము. మన తప్పిదముల నుండి విషయాలను నేర్చుకొని జీవములో నడచుకుందాం. అనుదినము క్రీస్తులో నీ ప్రయత్నములలో గొప్ప కార్యములను రుచిచూచి జీవముగల వారమై ఆయనతో పరిపాలించుటకు మొదలుపెడదాం.

................ ..............